నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం | 27 మార్చి 2025 | పేజీలు 8



### అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్‌కు
## సీఐఐ సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డు 2024



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :**

కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సదరన్ రీజియన్ (సీఐఐ) నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డ్స్-2024, 4వ ఎడిషన్‌లో గోల్డ్ కేటగిరీ కింద సేవా రంగంలో సీఐఐ సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డు 2024తో అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ (ఏకేపీఎల్) సత్కరించింది. ఈ ప్రతిష్టాత్మక ప్రశంసలు దాని ఉద్యోగులు, వాటాదారులకు సురక్షితమైన, సురక్షితమైన పని వాతావరణాన్ని పెంపొందించడంలో పోర్ట్ యొక్క అంకితభావాన్ని హైలైట్ చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ అందించిన ఈ అవార్డు, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ ప్రామాణిక భద్రత, నాణ్యత, పర్యావరణ సుస్థిరత పద్ధతులను గుర్తించి, పోర్ట్ స్థిరంగా భద్రతకు ప్రధాన విలువగా ప్రాధాన్యతనిస్తూ, కఠినమైన భద్రతా ప్రోటోకాల్‌ల కటింగ్, ఇన్వెస్ట్‌మెంట్‌లలో కట్టుదిట్టమైన భద్రతా నియమాలను అమలు చేస్తుంది. దాని శ్రామికశక్తి, పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న అదానీ కృష్ణపట్నం ఓడరేవు భద్రతకు సంబంధించిన చురుకైన విధానాన్ని ఈ అవార్డు నొక్కి చెబుతుంది.

ఈ సందర్భంగా అదానీ కృష్ణపట్నం ఓడరేవు యాజమాన్యం మాట్లాడుతూ.. భద్రత, నాణ్యత, నేను, పర్యావరణ సుస్థిరత పట్ల అంకిత భావం, అచంచలమైన నిబద్ధతతో మా బృందాల పట్ల మాకు చాలా గర్వంగా ఉంది. 'సుస్థిరత, పర్యావరణ ఆవిష్కరణ, బాధ్యతాయుతమైన వ్యాపార విధానాలపై ఏకేపీఎల్ యొక్క నిబద్ధతకు ఈ అవార్డు నిదర్శనం. మా ఉద్యోగుల శ్రేయస్సు, మా కార్యకలాపాల నాణ్యత, మన పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం కొనసాగుతుంది.'


### టీడీపీ జెండా రెపరెపలాడేందుకు
## నిలబడ్డ వ్యక్తి బీద రవిచంద్ర

ఎమ్మెల్సీ నిర్ణయంతో టీడీపీ కార్యకర్తల్లో ఆత్మ విశ్వాసాన్ని కల్పించింది

రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

శ్రీధర్ అన్నతో 35 ఏళ్ళ అనుబంధం : ఎమ్మెల్సీ బీద రవిచంద్ర

లోపల పేజీలో



జిల్లాలో టీడీపీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలబడిన వ్యక్తి బీద రవిచంద్ర అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.

AP POLICE

SHAKTHI

WOMEN & CHILD SAFETY

## 'శక్తి యాప్'పై
### విస్తృతంగా ప్రచారం

వివరాలు లోపల పేజీలో

### కాకాణి అరెస్టుపై కొనసాగుతున్న
## ఉత్కంఠ !



పెద్ద ఎత్తున కాకాని నివాసానికి నేతలు, కార్యకర్తలు

- ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలు
- ముఖ్య నేతలతో వరుసగా భేటీలు
- కాకాణి నివాసం వద్ద నిరంతరం ఇంటెలిజెన్స్, ఎస్బీ వర్గాల నిఘా



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో రుస్తుం క్వార్జ్‌లో రూ.250 కోట్లు అవినీతికి పాల్పడ్డారని పలు కేసులను నమోదు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాణిని ఏ క్షణంలోనైనా.. పోలీసులు అరెస్టు చేయవచ్చని పుకార్లు రావడంతో నెల్లూరులో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఏ క్షణమైన పోలీసులు అరెస్టు చేస్తారనే ఉద్దేశంతో కాకాణి గోవర్ధన్ రెడ్డి అనుచరులు, వైసీపీ కార్యకర్తలు గత రాత్రి నుండి ఆయన ఇంటి వద్దనే ఉన్నారు. నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం తాటిపర్తి సమీపంలోని రుస్తుం మైన్‌లో లీజులు ముగిసినా.. అక్రమంగా రూ.250 కోట్ల తెల్లరాయిని దోచేశారని మైనింగ్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పొదలకూరు పోలీస్ స్టేషన్లో ఏడు మందిపై కేసు నమోదైంది. ఈ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డి ఏ4గా ఉన్నారు. దీంతో కాకాణి -మిగతా 2లో

### 2025-26 సంవత్సరపు
## ఆర్థిక బడ్జెట్ ఆమోదం

### బడ్జెట్ సమావేశంలో మేయర్ స్రవంతి జయవర్ధన్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా నిర్వహించేలా నూతన బడ్జెట్ రూపొందించామని కార్పొరేషన్ మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ తెలిపారు. నగర పాలక సంస్థ సర్వసభ్య వార్షిక బడ్జెట్ సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ కౌన్సిల్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. మేయర్ స్రవంతి జయవర్ధన్ -మిగతా 2లో

### నూతన భవనం ఏర్పాటుకు
## శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాకర్ల

ఉదయగిరి పట్టణం లోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో రూ.27 లక్షలతో నూతనంగా నిర్మించనున్న భవనానికి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.



వివరాలు 2లో

# మర్రిపాడు తహసిల్దార్ బదిలీపై ఆంతర్యం ఏమిటో ?



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు తహసిల్దార్‌గా పని చేస్తున్న స్వప్న బదిలీ అయి ముత్తుకూరు మండలంలో బుధవారం బాధ్యతలు చేపట్టింది. ఆమె మర్రిపాడు తహసిల్దారుగా అతి కొద్ది నెలలు మాత్రమే పని చేసి ఆపై సెలవులో ఉంది. ఇలా సెలవులో ఉండగా ఇంచార్జ్ తహసిల్దారుగా అనిల్‌కుమార్ యాదవ్ విధులు నిర్వహిస్తున్నారు. అయితే తహసిల్దారు స్వప్న సెలవులో ఉండగానే ముత్తుకూరుకు బదిలీ అయినట్లు, బాధ్యతలు తీసుకుంటున్నట్లు వార్తలు వినిపించడంతో మండల ప్రజలకు ఆంతర్యం ఏమిటో అంతుచిక్కని పరిస్థితి నెలకొంది. ఆమె బదిలీ వెనక రాజకీయ కోణాలు ఉన్నట్లు తెలుస్తోందని మండలంలో చర్చనీయాంశమైంది. ఇకపోతే ఇన్చార్జ్ తహసిల్దార్ కొనసాగుతారా.. లేక నూతన తహసిల్దార్‌ను ప్రభుత్వం నియమిస్తుందా.. అనేది ప్రశ్నార్థకంగా మారింది. నిత్యం రెవెన్యూ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న మర్రిపాడు మండలంకు తహసిల్దారులు గత రెండు సంవత్సరాల నుంచి ఎంతో మంది బాధ్యతలు చేపట్టడం.. తిరిగి బదిలీపై వెళ్లడం ఆనవాయితీగా మారిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా భూ సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతూ.. రాజకీయ పరిస్థితులకు తట్టుకోలేక ఇలా బదిలీలవుతున్నారనేది సమాచారం. ఏది ఏమైనప్పటికీ మర్రిపాడు తహసిల్దారులుగా పని చేయడం కష్టతరమైందని స్వప్న బదిలీపై స్పష్టంగా అర్థమవుతుంది. ఇదే తరుణంలో మండలంలో పని చేసే వీఆర్వోలు కూడా తక్కువ మంది ఉండడంతో రెండు నుంచి మూడు పంచాయతీలకు ఒక వీఆర్ఓ ఉండడం విశేషం. దీంతో రెవెన్యూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఆ సమస్యలు పదిలంగా ఉంటున్నాయి. సమస్యలను నెరవేర్చాల్సిన తహసిల్దార్‌పై ఒత్తిళ్లు పెరుగుతుండడంతో విధులు నిర్వహించాల్సిన సమయం ఎక్కువవుతుంది. ఫలితంగా సమస్యలు పరిష్కారం కాకపోగా ఆ తహసిల్దార్లు కొద్ది నెలలకే బదిలీకాక తప్పడం లేదు. ఈ నేపథ్యంలోనే తహసిల్దార్ స్వప్న కూడా బదిలీ అయినట్లు విశ్వసనీయ సమాచారం.

మరోపక్క రాజకీయ కోణంలో ఆమెను బదిలీ చేసినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనప్పటికీ మండలంలోని సమస్యలు నెరవేర్చే విధంగా తహసిల్దారు పని చేయాలని పలువురు కోరుతున్నారు.

# ఏసీ బస్ షెల్టర్లను ప్రయాణీకులకు అందుబాటులోకి తేవాలి



కమిషనర్ సూర్యతేజ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని జి.ఎన్.టి ప్రధాన రోడ్డులో నిర్మించిన 6 ఏసీ బస్ షెల్టర్లలో అన్ని సదుపాయాలను కల్పించి ప్రయాణీకులకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ సూర్యతేజ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక గాంధీ బొమ్మ సెంటర్, వీఆర్సీ సెంటర్ జంక్షన్, శబరీ శ్రీరామ క్షేత్రం, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, కరెంటు ఆఫీస్ జంక్షన్, అయ్యప్ప గుడి సెంటర్ ప్రాంతాలలోని ఏసీ బస్సు షెల్టర్లను కమిషనర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణీకుల సౌకర్యార్థం అన్ని బస్టాండ్లలో ఏసీ సదుపాయాన్ని కల్పించాలని, సోలార్ ప్యానల్ ద్వారా విద్యుత్ సౌకర్యాన్ని అందించాలని సూచించారు. అదేవిధంగా బస్ షెల్టర్లకు అవసరమైన మరమ్మతు పనులను పూర్తి చేసి, బోర్డులు పెయింటింగ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. బస్సు షెల్టర్లకు సమీపంలో దుకాణాలు, వీధి వ్యాపారస్తులు, ఇతర ఆక్రమణలకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ బస్సులు బస్సు షెల్టర్ల వద్ద ఆగేలాగా రవాణా శాఖ అధికారులకు తెలియజేయాలని కమిషనర్ సూచించారు. బస్సు షెల్టర్లలో రోడ్డు రవాణా సౌకర్యం కోసం ఎదురుచూసే ప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్ రావు, ఏఈ అర్చిత, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, వార్డు అమెనిటీస్ కార్యదర్శులు, వార్డు ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన భవనం ఏర్పాటుకు శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాకర్ల

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో రూ.27 లక్షలతో నూతనంగా నిర్మించనున్న భవనానికి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచలబాబు యాదవ్, ఉదయగిరి ఎంపీపీ మూలే పద్మజా మూలే, మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, ఎంపీడీవో అప్పాజీ, స్థానిక మండల నాయకులు, అధికారుల సారధ్యంలో పురోహితుల సమక్షంలో నడుమ కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఉపాధక్షులు రియాజ్, బొజ్జ నరసింహులు, నల్లిపోగు నరసింహులు, బొజ్జ శ్రీను, గడ్డం వెంకటేశ్వర్లు, తుమ్మల కిరణ్, చింతనబోయిన శివకృష్ణ, సాయిరామ్, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాకాణి అరెస్టుపై కొనసాగుతున్న ఉత్కంఠ !



(మొదటి పేజీ తరువాయి)

గోవర్ధన్ రెడ్డిని ఏ క్షణమైనా అరెస్టు చేస్తారంటూ వార్తలు రావడంతో సర్వేపల్లి నియోజకవర్గంలోని కాకాణి అనుచరులు, వైసీపీ కార్యకర్తలు, నాయకులు భారీగా కాకాణి ఇంటి వద్దకు చేరుకున్నారు. వీరు రాత్రంతా కూడా కాకాణి ఇంటి వద్దే ఉన్నారు. వైసీపీ నగర, రూరల్ నియోజకవర్గం ఇన్చార్జిలు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఆనం విజయ్ కుమార్ రెడ్డి తదితరులతో కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అలాగే మాజీ కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ తదితరులు కాకాణి నివాసానికి వచ్చి మాట్లాడారు. పెద్ద ఎత్తున అనుచరులు ఉండటంతో పోలీసులు కాకాణిని అరెస్టు చేసేందుకు వెళ్తే గట్టి ప్రతిఘటన ఎదురయ్యే అవకాశాలు ఉండడం.. కాకాణి గోవర్ధన్ రెడ్డికి సంఘీభావంగా మరికొంత మంది నాయకులు కూడా కాకాణి ఇంటికి చేరుకుని కాకాణితో కాసేపు చర్చించారు. దీంతో నెల్లూరులో ఏ క్షణం.. ఏం జరుగుతుందో.. అని తీవ్ర ఉత్కంఠ నెలకొంది.



## 2025-26 సంవత్సరపు ఆర్థిక బడ్జెట్ ఆమోదం



(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షతన 2025–26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ అంచనాలు ప్రారంభ నిల్వ 121,30,89,764 కోట్ల రూపాయలతో, జమలు రూ.585,48,20,000 కోట్లతో కలిపి మొత్తం రూ.706,79,09,764 కోట్లు జమలుగా ప్రతిపాదించి దానికి అనుగుణంగా 695,95,46,000 కోట్ల రూపాయల ఖర్చులను అంచనా వేసి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, సర్వ సభ్యుల ఆమోదాన్ని కౌన్సిల్ తీర్మానం నెం.437 ద్వారా ఆమోదించారు. నగర వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు నూతన బడ్జెట్‌ను కేటాయించామని మేయర్ తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నగర పాలక సంస్థ బడ్జెట్ కేటాయింపులు చేపట్టామని, సంక్షేమంతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధిని చూపేందుకు ప్రణాళికాబద్ధంగా బడ్జెట్‌ను రూపొందించి ఆమోదించామని మేయర్ ప్రకటించారు. విభాగాల వారీగా రూపొందించిన బడ్జెట్లో నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనులకు ప్రాధాన్యం కల్పిస్తూ కేటాయింపులు జరిపామని, అందరికీ ఆమోద యోగ్యమైన బడ్జెట్‌ను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తామని మేయర్ వెల్లడించారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ తహసీన్, వివిధ డివిజనుల కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కమిషనర్ సూర్యతేజ, నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ‘శక్తి యాప్’పై విస్తృతంగా ప్రచారం

**– వినియోగంపై నర్సింగ్ విద్యార్థినిలకు అవగాహన**

**– నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు**



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** ‘శక్తి’ యాప్ ఆవశ్యకతపై నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. మహిళల రక్షణకవచం ‘శక్తి’ యాప్ అని, ప్రతి మహిళ ఫోన్లో శక్తి యాప్ ఉండాలన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు కోవూరు మండలం పడుగుపాడు గ్రామంలోని సుమ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో విద్యార్థినిలకు, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళల రక్షణ కవచం శక్తి యాప్ అని, ప్రతి ఒక్క మహిళ, గృహిణులు, విద్యార్థినిలు, బాలికలు మొబైల్లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీస్ వారి తక్షణపు సహాయం పొందాలని రూరల్ సబ్ డివిజన్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన శక్తి యాప్‌పై తమ సిబ్బంది మహిళలకు, విద్యార్థినులకు అవగాహన కల్పించడంతోపాటు వారి ఫోన్లో యాప్‌ను డౌన్లోడ్ చేయించడం జరుగుతుందని డీఎస్పీ తెలిపారు. శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవడం ఫలితంగా రక్షణగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వెంకట శ్రీవాస్తవ, నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ శక్తి టీం ఏఎస్ఐ సుబ్బరాజు, హెచ్‌సి శామ్యూల్, పీసీలు శ్రీనివాసులు, రంగయ్య, ఉమెన్ పీసీ సుప్రియ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీతో కాకాణి భేటీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ ఆఫీస్‌లో వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. మాజీ మంత్రి కాకాణిని అరెస్టు చేస్తారని పుకార్లు రావడంతో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జిల్లాలో ఉన్న వైసీపీ క్యాడర్‌ను కలవడంపై చర్చగా మారింది.

# ప్రజా సంక్షేమమే ఓటమి ప్రభుత్వ ధ్యేయం




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో ప్రజా సమస్యలపై రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరుణంలో రాష్ట్రంలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కరించేందుకే కోటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రజా దర్బార్ కార్యక్రమంను నిర్వహించడం జరిగిందని వెంకటగిరి కురుగొండ్ల తెలిపారు. ఈ సందర్భంగా పనిచేస్తుందని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం చేసేందుకు రామకృష్ణ తెలిపారు. స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో అధికారులు బుధవారం ప్రజా దర్బార్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కారం చేసేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. సైదాపురం మండలంలో వివిధ శాఖల సంబంధించిన సమస్యలపై ప్రజలు అర్జులను అందించడం జరిగింది. వివిధ సమస్యలపై ప్రజల వద్ద నుండి 181 అర్జీలను సేకరించడం జరిగిందని తెలిపారు. సమస్యలు త్వరగా పరిష్కారం జరిగేట్టు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను పొదుపు మహిళలకు ఆసరా బ్యాంకు లింకేజీ కింద రాష్ట్ర ప్రభుత్వం 39.22 కోట్ల మంజూరు అయ్యాయని చెక్కులను పొదుపు మహిళలకు ఎమ్మెల్యే కురుగుల రామకృష్ణ అందజేశారు. అనంతరం సైదాపురం పంచాయతీ కార్యాలయం దగ్గర మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రను ఎమ్మెల్యే కురుగుల్లా రామకృష్ణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు నాయకులకు జర్నలిస్టులకు మజ్జిగ అందించారు. వేసవికాలం సందర్భంగా రెవిన్యూ శాఖ చలివేంద్రను ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి వెంకటగిరి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎస్ఎస్ఆర్ నాయుడు, ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తహసిల్దార్ ఈగ రమాదేవి టీడీపీ సీనియర్ నాయకులు తుమ్మల తలుపురు మాజీ సర్పంచ్, పెమ్మసాని సుగుణమ్మ మండల టీడీపీ అధ్యక్షులు, సర్పంచులు, కట్ట మోహన్ కృష్ణారెడ్డి సీనియర్ నాయకులు, కొండూరు సుబ్రహ్మణ్యం రాజు, పెమ్మసాని దిలీప్ చౌదరి, అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, పార్టీ ఉపాధ్యక్షులు నల్లమారు వెంకటేశ్వర్లు, రెడ్డి, యువ నాయకులు, వరద బండి వెంకటేశ్వర్లు రెడ్డి, వరిగొండ సురేంద్ర, జట్టిటిని పోలయ్య, రాజశేఖర్ రాజు, కెపి రాజు, రమణయ్య నాయుడు, శ్రీనివాసులు నాయుడు, పాలూరి శ్రీనివాసులు నాయుడు వసంత లక్ష్మి కృష్ణమ్మ నాయుడు, దశయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దుకాణదారులు హద్దులు దాటితే చర్యలు : సీఐ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో దుకాణాదారులు తమకు కేటాయించిన స్థలంహద్దులను దాటి రోడ్డుపైకి వస్తువులు పెడితే వారిపై తగు చర్యలు తీసుకుంటామని స్థానిక సీఐ గంగాధర్ హెచ్చరించారు. దుకాణాలవద్ద రోడ్డుపైకి వస్తువులు పెడుతుండడంతో ట్రాఫిక్‌కు కూడా అంతరాయంగా ఉంటోంది. సిఐ గంగాధర్ బుధవారం పట్టణంలోని మెయిన్‌రోడ్డుపై దుకాణాలవద్ద పరిశీలించారు. స్థానిక ఎస్ఐ షేక్ జిలానీతో కలిసి ఆయన స్థానిక సోమశిలరోడ్డు సెంటర్‌నుండి సత్రంసెంటర్ వరకు పర్యటించి పరిశీలించారు. షాపుల ఎదుట నిర్మించిన సైడుకాలువలను దాటి రోడ్డుపైకి వస్తువులు, బోర్డులు ఏర్పాటు, వాహనాలను నిలపడం గమనించిన సీఐ ఆయా దుకాణాదారులను హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలనుండి ప్రజలు అధికంగా ఆత్మకూరుకు విచ్చేస్తుంటారని, వాహనాల రద్దీకూడా ఉంటుందని ఆయన పేర్కొంటూ దుకాణాల ముందు ఎలాంటి వస్తువులు పెట్టరాదని, వాహనాలను నిలుపరాదని ఆయన సూచించారు. పట్టణ ప్రధానవీధుల్లో వాహనాలను నిలిపేందుకు మార్జిన్ ఏర్పాటు గురించి మున్సిపల్ కమీషనర్‌తో కలిసి పరిశీలిస్తామని సీఐ పేర్కొన్నారు. పండుగల సందర్భంగా రద్దీని దృష్టిలో ఉంచుకొని దుకాణాదారులు సహకరించాలని ఆయన సూచించారు. దుకాణాల ముందు రోడ్డుపైకి వస్తువులు ఉంచితే వాటిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేస్తామని సిఐ హెచ్చరించారు.

## ఘనంగా సోమిరెడ్డి జన్మదిన వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి 69వ జన్మదిన వేడుకలు పొదలకూరులో బుధవారం సాయంత్రం తెలుగుయువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సంఘము రోడ్డు సెంటర్ నుంచి రాంనగర్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాంనగర్ సెంటర్లో తెలుగు యువత నాయకులు దేగా యశ్వంత్ రెడ్డి, ఆదాల మురళి రెడ్డి, అట్లూరి అనిల్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సోమిరెడ్డి భారీ కటవుట్‌కు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. సోమిరెడ్డి జన్మదినం పురస్కరించుకొని రాంనగర్ గేట్ సెంటర్లో భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, సోమిరెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి




**జలదంకి, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్క రైతు తమ పొలాలకు సంబంధించి అగ్రికల్చర్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని వీఏలు శివ ప్రియ, మేఘనలు పేర్కొన్నారు. బుధవారం జమ్మలపాలెం రైతు భరోసా కేంద్రంలో రైతులకు పంట సాగు హక్కు పత్రాల మంజూరుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు మాత్రమే రైతు భరోసా, పీఎం కిసాన్ లాంటి పథకాలు వర్తిస్తాయన్నారు. అంతేకాకుండా సబ్సిడీ లోన్లు, సెంట్రల్ గవర్నమెంట్ నుండి వచ్చే పథకాలకు ఈ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులు అర్హులై ఉంటారు. చేయించుకొని రైతులకు ఈ పథకాలు వర్తించకుండా పోతాయని అన్నారు. కావున ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## రైతులను రెచ్చగొట్టి వారి కడుపు కొట్టొద్దు




**బోగోలు, మేజర్‌న్యూస్ :** దగదర్తి–ముంగమూరు, దగదర్తి–రాచర్లపాడు మేజర్ కాలువల ఆధునీకరణ పనులు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి చొరవతో కార్యరూపం దాలుస్తున్న సమయంలో, అభివృద్ధి పనులకు ఆటంకాలు కలిగించి రైతుల కడుపులు కొట్టద్దని దగదర్తి తెలుగుదేశం పార్టీ నాయకుడు మాలేపాటి సుబ్బానాయుడుకు బోగోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు విజ్ఞప్తిచేశారు. బోగోలు మండలం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. దగదర్తి మంగమూరు కాలవ పేరు వినడమే గాని, ఒక రోజు కూడా కాలువ గుండా నేరుగా నీళ్ల వచ్చిన పాపాన పోలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు సగం పనిచేసి ప్రభుత్వం నుండి బిల్లులు రాకపోవడంతో ఆపివేసిన సంగతి అందరికి తెలిసిందేనని నేడు గత ప్రభుత్వంలో ఉన్న అదే కాంట్రాక్టర్ల ద్వారా కాలువల పనులకు శ్రీకారం చుట్టి రైతుల కలలు సహకారం చేసే విధంగా చర్యలు తీసుకుంటే, కాలువ ఆధునీకరణ పనులు జరుగుతున్న సమయంలో రైతులను రెచ్చగొట్టి అనవసర రాజకీయాలు చేయద్దని, కాలువ పనులు పూర్తయితే రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, కోడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, చిలకపాటి వెంకటేశ్వర్లు, లేళ్లపల్లి సుధీర్, కాండ్ర రఘురామ నాయుడు, బోగిరి ప్రభాకర్, పుట్టా సుబ్బారావు తదితరులు, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలంలో రైతుల పండించిన పంటను కొనేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేసి సిద్ధంగా ఉందని మండల టీడీపీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు సూచించారు. బోగోలు మండలంలోని రైస్ మిల్లును సీఎస్‌డీటీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు బుధవారం పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో రైతులు అధైర్య పడవద్దని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సమక్షంలో కావలి నియోజకవర్గంలోని రైతులు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా ఏర్పాట్లు చేస్తుందని, కొనుగోలు కేంద్రాల వద్ద చిన్న చిన్న సమస్యలు వచ్చాయని అవి మా దృష్టికి రావడం జరిగిందని వాటిని సరిచేసి రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎల్.సుధీర్‌బాబు, అన్నంగి ఆదిశేషయ్య తదితరులు ఉన్నారు.

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి జన్మదిన వేడుకలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కసుమూరు గ్రామంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. గ్రామ పంచాయతీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మస్తాన్ బాబా దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు భారీ స్థాయిలో పాల్గొన్నారు. ప్రజాప్రతినిధి జన్మదినాన్ని ఇలా ఘనంగా నిర్వహించడం ప్రజల మద్దతును సూచిస్తుందని నాయకులు వ్యాఖ్యానించారు.

# రాష్ట్రస్థాయికి 10 మంది విద్యార్థుల ఎంపిక

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాల నుంచి జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో ప్రతిభ కనబరిచిన 10మంది విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరిని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటుకోవాలని, తద్వారా జాతీయ స్థాయిలో జరిగే వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025లో ఎంపిక కావాలని సూచించారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలవాలనే లక్ష్యంతో విద్యార్థులు కృషి చేసి, రాష్ట్రస్థాయి పోటీలో విశేష ప్రతిభను కనబరచాలని కోరారు. విశ్వవిద్యాలయం తరఫున పూర్తి మద్దతు అందిస్తామని తెలిపారు. గూడూరు కోట సునీల్ కుమార్ ఎంపికైన 10 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2000 నగదు ప్రోత్సాహకంగా అందించారు. వీరిని రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ శంకర్ అల్లం, ప్రొఫెసర్ విజయనంద్ కుమార్ బాబు,



ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి.వి. సుబ్బారెడ్డి అభినందించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు గంజికుంట నవ్యశ్రీ, బల్లి అభిషేక్, నందం రమ్య, చింతల హదాస్స, కేయం భరత్ కుమార్ రెడ్డి, అనపర్తి పరిశుద్ధ, జి.సత్య శ్రీమన్నార్, జె.పి. కశిష్, నందిత, విఎస్‌డిఎస్ ఇంద్రనీల్ ఈనెల 28న గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరుగనున్న రాష్ట్రస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025లో పాల్గొననున్నారు.

# కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : సీఐటీయు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోనే పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పై కావలి మున్సిపల్ కమిషనర్ దృష్టి పెట్టాలని సీఐటీయు ఆధ్వర్యంలో కావలి మున్సిపల్ వద్దకు చేరుకున్న సీఐటీయు నాయకులు కార్మికులు కమిషనర్ శ్రావణ్ కుమార్‌కు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఏ.గోపాల్ మాట్లాడుతూ.. పట్టణంలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులపై శానిటరీ ఇన్స్పెక్టర్లు పలు విధాలుగా ఇబ్బందుకి గురి చేస్తున్నారని ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. అలాగే ముగ్గురు ముగ్గురు చేయాల్సిన పని ఒకరి చేత చేస్తూ కార్మికులపై ఒత్తిడి తెస్తున్నారని ఇదేమని కార్మికులు ప్రశ్నిస్తే ఖచ్చితంగా చేయాల్సిందే అంటూ హుకుం జారీ చేస్తూ అలా చేయని పక్షంలో వారి మీద కక్ష కడుతున్నారని ఇది చాలా అన్యాయమని తెలిపారు. అంతేకాకుండా పుష్కార్ట్ ను ఒక మహిళ కార్మికుల చేత చేయించడం సరికాదని వారికి ఇవ్వవలసిన సిబ్బందిని ఇయ్యాలని సకాలంలో కూడా కార్మికుల చేత పనిచేపించుకోవాలని ఎక్కడా కూడా నాయకులు అయినా మేము పని చేయొద్దని చెప్పమని వారు తెలిపారు. అలాగే కార్మికులపై జరుగుతున్న ఇలాంటి బెదిరింపులను వెంటనే ఆపాలని వారు తెలిపారు. అనంతరం కమిషనర్ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారం చేసుకుంటూ, ప్రగతి వైపు పయనించండి

## అధికారులకు, నాయకులకు ఎమ్మెల్యే కాకర్ల పిలుపు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలం అభివృద్ధి, సమస్యల పరిష్కారమే అజెండాగా ఉదయగిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మూలే పద్మజా అధ్యక్షతన జరిగింది. బుధవారం జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మూలే పద్మజ పరిషత్ నిధుల నుండి ఏ కార్యక్రమాలు చేపట్టబోయేది సభ ముందు ఉంచారు. ముఖ్యంగా వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు రోడ్లు డ్రైనేజీకి అధిక ప్రాధాన్యత నిస్తూ నిధులు కేటాయించారు. అదేవిధంగా ఉదయగిరి మండలానికి సంబంధించిన కొండ కింద పల్లె గ్రామాలకు, సంబంధించిన 3.5 కిలోమీటర్ల రోడ్డు, గండిపాలెం ప్రాజెక్టు అభివృద్ధి, కుర్రపల్లి టు కృష్ణాపురం రోడ్డుకు సంబంధించిన బ్రిడ్జిల ఏర్పాటు, ఉదయగిరి పట్టణ పరిధిలోని డ్రైనేజీ, సిహెచ్‌సిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు తదితర అభివృద్ధి పనులు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సర్వసభ్య సమావేశంలో, వేదిక ముందు ఉంచిన అభివృద్ధి పనులు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అన్ని శాఖల అధికారులు శాఖల పరంగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా సభ్యులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిని నిర్వర్తి చేస్తూ పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులను, భాగస్వామ్యం చేసుకుంటూ, అభివృద్ధి చేపట్టాలని తెలిపారు. అభివృద్ధి పనులకు నేనెప్పుడూ ముందు ఉంటానని, నా వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. నిర్లక్ష్యం వీడి ప్రజా సంక్షేమం, అభివృద్ధి, అజెండాగా పనులు చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధి పనులపై ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ ఉండాలని గ్రామానికి సంబంధించిన పనులు మాత్రమే చేపించుకునేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపి అవినీతికి తావు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి,




ఎంపీటీసీలు సర్పంచులు పరిచయం చేసుకున్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాకర్ల ప్రవీణ జడ్పీటిసి సభ్యులు ఆంజనేయులు ఉపాధ్యక్షులు మట్ల శాంతి గుంటుపల్లి మాల కొండయ్య మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్ను బోయిన చంచల బాబు యాదవ్, మాజీ జడ్పీటిసి సభ్యురాలు కలివేల జ్యోతి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న ఎంపీడీవో అప్పాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయకులు కూటమి నేతలు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కావలి నియోజకవర్గంలో ఉన్న ముస్లిం సోదరి సోదరులకు మొదటిగా రంజాన్ అడ్వాన్స్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మార్చి 28వ తేదీ శుక్రవారం సాయంకాలం ముసునూరులోని తన నివాసం వద్ద ఇఫ్తార్ విందు కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న ముస్లిం సోదరి, సోదరమణులు ఇఫ్తార్ ప్రేమ విందులో పాల్గొనాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు.

# మారెమ్మ సహిత తాళ్ళమ్మ ఆలయంలో పూజలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా బుధవారం ముత్తుకూరు మండల కేంద్రం అధికార పార్టీ పట్టణ అధ్యక్షులు బొలిగర్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మారెమ్మ సహిత తాళ్ళమ్మ ఆలయంలో పూజ కార్యక్రమాలు జరిగినాయి. ఎమ్మెల్యే సోమిరెడ్డికి మంచి జరగాలని ఆకాంక్షిస్తూ నిండు నూరేళ్లు జీవించాలని అష్టైశ్వర్యాలు భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటూ పట్టణ అధ్యక్షులు కుటుంబ సభ్యులు గ్రామ దేవతలకు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు హాజరు కావడం జరిగింది. పూజా కార్యక్రమంతో పాటు అభిషేకం కూడా చేసినారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ అధ్యక్షులు బోలిగర్ల మాట్లాడారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జన్మదిన కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూ విద్యార్థుల ప్రతిభకు వీసీ అభినందనలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** భారతీయ భాషా దివస్ వ్యాసరచన పోటీల్లో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రతిభ చాటారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నిర్వహించిన ఈ పోటీల్లో పి. ప్రత్యూష (రూ.5వేలు), పి.షాజిదాభేగం (రూ.3వేలు), పి.జ్యోతి (రూ.2వేలు) నగదు బహుమతులు గెలుచుకున్నారు. విజేతలను విశ్వవిద్యాలయ ఉపకులపతి అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత అభినందించారు. తెలుగు శాఖ కృషిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఆర్‌లో ఘనంగా కార్నివాల్

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం 'ఆర్ఎస్ఆర్ కార్నివాల్' పేరుతో యూత్ హంగామా క్యాప్షన్‌తో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో జ్యూక్ బాక్స్, ఫుడ్ కోర్ట్, కూల్ డ్రింక్ స్టార్, రింగ్ రాజా, కాయిన్ ఇన్ బకెట్, ఆర్ఎస్ఆర్ షాపింగ్ మాల్ అనే స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులలో వ్యాపార లావాదేవీలు, లౌక్యము తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్టాల్స్‌లో జ్యూక్ బాక్స్ సౌండ్లతో కాలేజీ మొత్తం ప్రతి ధ్వనులతో, ఫుడ్ కోర్ట్ గుమగుమలతో, కూల్ డ్రింక్ స్టాల్ రకరకాల హిమక్రీములతో, ఆర్ఎస్ఆర్ షాపింగ్ మాల్ బాగా ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ



కార్యక్రమంలో కళాశాల ఏవో ఆర్వి రమణారెడ్డి కార్నివాల్ సమన్వయకర్త వి.సునీల్ రెడ్డి అన్నీ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు నూతన చట్టం చేయాలి : ఏపీ కౌలు రైతు సంఘం



**కావలి, మేజర్‌న్యూస్ :** ఎన్నికల సందర్భంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కౌలు రైతుల ఆ రక్షణ కోసం కౌలు చట్టం తెస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇంతవరకు ఆచరణలోకి తీసుకురాలేదని నూతన కవులు చట్టం తీసుకురావాలని ఏపీ కౌలు రైతు సంఘం బుధవారం బుడంట సచివాలయం సిబ్బందికి వినతిపత్రాన్ని అందించారు. ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రంలో అమ్ముకునే పరిస్థితి లేదని కవులు రైతులకు నూతన చట్టం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్టర్లు కూడా కౌలు రైతులను నమోదు చేయడం లేదని ఫార్మర్ రిజిస్టర్లు నమోదైన రైతులకు మాత్రమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వ్యవసాయ, ఉద్యాన, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పలు పథకాలు బ్యాంకులో జారీ చేసే 0 వడ్డీ పంట రుణాలు వర్తిస్తున్నాయని తెలిపారు. ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేకపోయినా పంచినామా రిపోర్ట్ ఆధారంగా బాధిత కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా అందించాలని అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద భూమిలేని ప్రతి కౌలు రైతులకు రూ.20వేలు అందించాలని ప్రకృతి విపత్తుల సంబంధించిన పంటలు దెబ్బతిన్నప్పుడు వారు ఇచ్చే బీమా పరిహారాలు ఇన్పుట్ సబ్సిడీలు, కౌలు రైతులకు అందించాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల్ని అమలు చేయడం లేదని తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ శాఖ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దుర్గాబాబు, నారాయణ స్వామి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ముందుగా గుర్తిస్తే కొలరెక్టల్ క్యాన్సర్‌ను జయించవచ్చు




- యువతకు ఎక్కువగా కొలరెక్టల్ క్యాన్సర్ వస్తుందని వెల్లడి
- ముందుగా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచన
- అపోలో హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ వెల్లడి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సకాలంలో గుర్తించి చికిత్స తీసుకుంటే కొలరెక్టల్ క్యాన్సర్ ( పెద్దప్రేగు సంబంధ క్యాన్సర్) ను జయించవచ్చునని నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ అన్నారు. నెల్లూరులోని అపోలో హాస్పిటల్‌లో మంగళవారం కొలరెక్టల్ క్యాన్సర్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. డాక్టర్ శ్రీరామ్ సతీష్ నేతృత్వంలో నిర్వహించిన ఈ సదస్సులో హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ హరిత, ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ నితీష్ కుమార్‌రెడ్డి, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ హిమబింధు పాల్గొని డాక్టర్ శ్రీరామ్ సతీష్ తో కలిసి కొలరెక్టల్ క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ఆధునిక జీవనశైలి కారణంగా ఇటీవల ఎక్కువగా కొలరెక్టల్ క్యాన్సర్ (పెద్దప్రేగు సంబంధ క్యాన్సర్) యువతకు ఎక్కువగా సోకుతుండటం బాధాకరమన్నారు. యువత ఆధునిక పోకడలకు అలవాటు పడకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలిలో ముందుకెళితే ఇలాంటి క్యాన్సర్లకు దూరంగా ఉండవచ్చునని చెప్పారు. పెద్దప్రేగులోని ఏదో ఒక భాగంలో పుండుగా ఈ క్యాన్సర్ ప్రారంభమవుతుందన్నారు. మలంలో రక్తం రావడం, ఎక్కువగా బరువు తగ్గిపోవడం, నిరంతరం కడుపునొప్పిగా ఉండటం, వాంతులు అవుతుండటం.. కొలరెక్టల్ క్యాన్సర్‌కు లక్షణాలని గుర్తించాలని సూచించారు. అలాంటి లక్షణాలు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించుకుని, వెంటనే చికిత్సను ప్రారంభిస్తే కొలరెక్టల్ క్యాన్సర్‌ను పూర్తిగా జయించవచ్చునని వైద్యులు పేర్కొన్నారు. కొలరెక్టల్ క్యాన్సర్ నివారణకు అపోలో హాస్పిటల్స్ సంస్థ భారతదేశ వ్యాప్తంగా కృషి చేస్తుందని, అందులో భాగంగా దేశంలోని అన్నీ అపోలో హాస్పిటల్లలో కొలరెక్టల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను, చికిత్సలను తక్కువ ఫీజులతోనే చేస్తుందని తెలియజేశారు. నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో కూడా కొలరెక్టల్ క్యాన్సర్‌కు అధునాతన పద్ధతుల్లో చికిత్స అందుబాటులో ఉందన్నారు. రోబోటిక్ విధానంతోపాటు ఎండోస్కోపిక్ సబ్ మ్యూకోసల్ డిసెక్షన్, టోటల్ నియో అడ్జువాంట్ థెరపీ పద్ధతుల్లో క్యాన్సర్ చికిత్స చేస్తున్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో హాస్పిటల్ యూనిట్ హెడ్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్నెస్ సర్టిఫికేట్లు ఆర్టీఏ కార్యాలయాల్లో ఇవ్వాలి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** వాహన దారులకు ఫిట్నెస్ సర్టిఫికెట్లను ప్రభుత్వ ఆర్టిఏ కార్యాలయంలోనే ఇవ్వాలని సీఐటీయు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున డిమాండ్ చేశారు. బుధవారం ఆటో యూనియన్ల ఆధ్వర్యం లో తహసిల్దార్ కార్యాలయం వద్ద ఫిట్నెస్ సర్టిఫికెట్లు ప్రైవేటు వారికి ఇవ్వవద్దని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్టిఏ కార్యాలయాల్లోని ఇవ్వాలని తహసిల్దార్‌కి అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సర్టిఫికెట్లు ప్రైవేటు ఏజెన్సీ ద్వారా ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసిందని, ఇవి ఏప్రిల్ ఒకటి నుండి అమలులోకి వస్తాయని తెలిపారు. దీనివల్ల జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ఉన్న వాహనదారులు తమ వాహనాల ఫిట్నెస్ కోసం ముత్తుకూరు దగ్గర ఉన్న కప్పలదొరువులో ఏర్పాటు చేసిన సెన్సార్ ట్రాకింగ్‌కి వెళ్లి ఫిట్నెస్ చేయించుకోవాలన్నారు. దీనివల్ల సుదూర ప్రాంతం నుండి వచ్చేవారికి ఇబ్బందులు ఉంటాయని తెలిపారు. ఈ ప్రైవేట్ ట్రాకింగ్ సిస్టంతో వాహనంలో అన్ని రకాల పార్టులు బ్రాండెడ్ ఉండాలని అట్ల లేనిచో ఎఫ్‌సీ ఉండదని తెలిపారు. దీనివల్ల మరల వాహన దారుడు వల్ల ఫిట్నెస్ కోసం ఇక్కడికి రావాల్సిన వస్తుందన్నారు. అందువల్ల ప్రభుత్వం ఎఫ్‌సీ ఆర్టీఏ కార్యాలయంలోనే ఇవ్వాలని ఆయన కోరారు. అర్హులైన ఆటో డ్రైవర్ల అందరికీ వాహన మిత్ర ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ట్రాన్స్‌పోర్ట్ బిల్లును రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ జానిబాష, ఆటో యూనియన్ నాయకులు రాదయ్య, మల్లికార్జున, రమేష్, నాగరాజు, ఖాజా రసూల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగబాబుని కలిసిన చిన్నా జనసేన



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూతన ఎమ్మెల్సీగా ఎన్నికైన నాగబాబుని బుధవారం మర్రిపాడు మండల చిన్న జనసేన ఆత్మీయంగా కలిశారు. విజయవాడలోని ప్రముఖ హోటల్‌లో జరిగిన ఆత్మీయ సమావేశానికి మర్రిపాడుమండలం నుంచి హాజరై శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిన్నా జనసేన అంటే నేనే అని అనగానే ఆప్యాయంగా దగ్గర తీసుకుని పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న సేవలు తెలుసుకుని చిన్నాను అభినందించారు. ఆ తర్వాత పార్టీ బలోపేతానికి మండలంలో కృషి చేయాలంటూ నాగబాబు చిన్నా జనసేనను కోరారు. ఓటమి ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా పలు కార్యక్రమాలను కూడా చేపట్టాలని తెలిపారు.

## సోమశిల ప్రాజెక్టును సందర్శించిన సీఈ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల ప్రాజెక్టును బుధవారం సీఈ వరప్రసాదరావు సందర్శించారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టాక అధికారి తొలిసారిగా జలాశయాన్ని సందర్శించారు. జలాశయంలో ప్రస్తుతం ఉన్న నీటి, ప్రాజెక్టు నిర్వహణ స్థితిగతులపై అధికారులతో చర్చించారు. ఎస్‌కేఎఫ్‌ఎఫ్‌సి కెనాల్‌ను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రాజెక్టు అభివృద్ధి విషయంలో సమిష్టిగా పనిచేయాలని, తన వంతు సహకారం కూడా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రాజెక్ట్ అభివృద్ధిలో భాగంగా పలు పనుల నిర్వహణపై ప్రాజెక్ట్ ఈఈ శ్రీనివాస కుమార్ అధికారికి తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఈ వెంకటరమణారెడ్డి, క్వాలిటీ కంట్రోల్ ఈఈ ధనుంజయ నాయుడు, ప్రాజెక్ట్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కండ్లగుంట రక్తదానంపై పలువురు ప్రశంసలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కండ్లగుంట మధుబాబు నాయుడు 67వ సారి రక్తదానాన్ని స్థానిక భవన్లో అందించారు. అలాగే మధుబాబు మాట్లాడుతూ.. రక్తదానం చేయండి మరో ప్రాణాన్ని కాపాడండి అనే నినాదంతో ముందుకు పోతూ యువతకు స్ఫూర్తిగా ఉండాలని, ఆపదలో ఉన్న వారికి ఈ రక్తం ఎంతో ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో రక్తదానం చేస్తున్నట్లు తెలిపారు. పలువురు మేధావులు ప్రజలు ప్రజా సంఘాలు రెడ్‌క్రాస్ విభాగం వారు మధుబాబుని అభినందించారు.


## జనసేన ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో జనసేన నాయకులు ఆధ్వర్యంలో బుధవారం మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దాసినేటి అనిల్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు పి.విష్ణువర్ధన్, నాయకులు యశ్వంత్, విజయ్, ఆనంద్, చిన్నయ్య, మోక్షిత్, నవీన్ పాల్గొన్నారు.



# స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించండి

## అదనపు కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేపై ప్రజలందరికీ అవగాహన కల్పించి,నెల్లూరు నగరపాలక సంస్థకు ఉత్తమ ర్యాంకు లభించేలా పారిశుధ్య విభాగం అధికారులు సిబ్బందిని అదనపు కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. పారిశుధ్య విభాగం వారాంతపు సమీక్షలో భాగంగా కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ వాహనాల ద్వారా మాత్రమే వ్యర్ధాలను సేకరించాలని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్ధాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని ఆదేశించారు. ప్రధాన రోడ్లను ఎండ్ టు ఎండ్ వరకు శుభ్రం చేయాలని, రోడ్ల మూలల్లో, డివైడర్ల చివరన వ్యర్థాలు, మట్టి, మురుగు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా భవన నిర్మాణ వ్యర్థాలు, ఇసుక బస్తాలు, విద్యుత్, ఇతర తీగలు రోడ్లపై, వీధుల్లో ఉండకూడదని, సంబంధిత విభాగం వార్డు సచివాలయ కార్యదర్శుల దృష్టికి తీసుకెళ్లి క్లియర్ చేయించాలని సూచించారు. రోడ్ల వెంట చెత్త కుప్పలు, వ్యర్థాలు ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, పాత వస్తువులు, నిరుపయోగంగా ఉన్న వాహనాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డివిజన్ల వారీగా ఉన్న ఖాళీ స్థలాల వివరాలు, అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాల నివేదికలను ఉన్నతాధికారులకు అందజేయాలని అదనపు కమిషనర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి ఒక్క షాపును పన్ను పరిధిలోకి తీసుకొని వచ్చి ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరిగా తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై తనిఖీలు నిర్వహించి దుకాణదారులపై భారీ జరిమానాలు విధించాలని, ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగంపై ప్రజలకు అవగాహన పెంచాలని సూచించారు. ఫ్లోర్ పాయింట్లను పూర్తిగా తగ్గించివ్యర్థాలు వేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో సిగరెట్, బీడీ ఇతర ఉత్పత్తులను వినియోగించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, 18 సంవత్సరాల కన్నా తక్కువ వయసు ఉన్న చిన్నారులకు పొగాకు ఉత్పత్తుల అమ్మకాలను నిషేధించినట్లు అదనపు కమిషనర్ తెలిపారు. అదేవిధంగా పాఠశాలలకు సమీపంలో 100 యార్డుల దూరంలోపు ఎలాంటి పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జరపడాన్ని పూర్తిగా నిషేధించామని తెలిపారు. నగరవ్యాప్తంగా దోమల నిర్మూలనకై క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయడం, ఆయిల్ బాల్స్ పిచికారి, గంబుజియ చేప పిల్లలను కాలువల్లో వదిలిపెట్టడం తదితర కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని అదనపు కమిషనర్ సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో ప్రజలు అందరూ పాల్గొనేలా అవగాహన కల్పించాలని, నగరంలో పారిశుధ్య నిర్వహణపై పౌరుల అభిప్రాయాలను తెలుసుకొని సర్వేలో పాల్గొనేలా అవకాశం కల్పించాలని వార్డు సచివాలయ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, జీజియా బాయ్, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలి : కరస్పాండెంట్ జీ.కామాక్షి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజేత ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంట్ జీ.కామాక్షి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం – అక్రమ రవాణా వ్యతిరేకంగా బుధవారం పొదలకూరు పట్టణంలోని విజేత ఇంగ్లీషు మీడియం స్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సౌజన్యంతో నెల్లూరుకి చెందిన సోషల్ అవేర్నెస్ అండ్ డెవలప్మెంట్ ఏజెన్సీ (సదా) ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కామాక్షీ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువశక్తి కీలక పాత్ర పోషిస్తుందని, అయితే మాదకద్రవ్యాల వినియోగం వలన ఆ యువశక్తిలో కొంత నిర్వీర్యం కావడం బాధాకరమన్నారు.డ్రగ్స్ మాయలో పడి యువత వారి శక్తియుక్తులను వృధా చేసుకోవద్దని సూచించారు. యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మాదకద్రవ్యాల వాడకం గ్రామ స్థాయిలో సైతం ఉండడం విచారకరమని, గంజాయి సాగు చేసే వారిని గుర్తించి అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల సహకారంతో డ్రగ్స్ వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మాదక ద్రవ్యాలు వ్యసనం ఉన్న వారిని గుర్తించాలని సూచించారు. అన్ని విద్యా సంస్థల్లో ఉపాధ్యాయుల ద్వారా మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సదా స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్ నౌరాజ్, రిసోర్సు పర్సన్ ఎ.చంద్రశేఖర్, టీచర్స్ పాల్గొన్నారు.

# దోమల రహిత బుచ్చి సాధిద్దాం

- డ్రైనేజి కాలువల్లో ఆయిల్ బాల్స్, మస్కిటో కిల్లర్స్
- వ్యర్థ పదార్థాలు డ్రైనేజి కాలువలలో వేయకండి
- క్లీన్ బుచ్చిరెడ్డి పాళెం సాధనకు కృషి చేయండి
- చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో దోమల బెడద పరిష్కారానికి ప్రజల సహకారం కూడా అవసరమని చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి పేర్కొన్నారు. 13వ వార్డు పరిధిలోని ఎస్ఎస్ కళ్యాణమండప పరిసరాలలోని డ్రైనేజి కాలువలలో ఆయిల్ బాల్స్ వేయడంతోపాటు మస్కిటో కిల్లర్ లిక్విడ్ స్ప్రే చేయించారు. దోమల నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. పాలిథిన్ కవర్లు, తాగి పడేసిన వాటర్ బాటిళ్లు, కొబ్బరి బొండాలు లాంటి వ్యర్థ పదార్థాలు డ్రైనేజి కాలువలలో వేస్తున్న కారణంగా మురుగునీటి ప్రవాహానికి అడ్డుపడి దోమల వ్యాప్తికి కారణం అవుతున్నాయన్నారు. స్థానికులు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల కార్యకర్తలు క్లీన్ బుచ్చి దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. నీరు నిల్వ వున్న చోట దోమల వ్యాప్తి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లు బెలూం మల్లారెడ్డి, కత్తి శ్రీదేవి, షేక్ రహమత్ బాషా, చీర్ల ప్రసాద్, కో అప్షన్ సభ్యులు దస్తగిరి టీడీపీ నాయకులు పర్వీన్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణపట్నంలో సోమిరెడ్డి జన్మదిన వేడుకలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కార్యక్రమాన్ని బుధవారం కృష్ణపట్నం గ్రామ పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ బీసీ నాయకులు, తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు రాగాల శివకృష్ణ అధ్యక్షత వహించారు. గ్రామంలోని ప్రజలు పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలించారు. బస్టాండ్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా కృష్ణపట్నం గ్రామ తరపున ఎమ్మెల్యే సోమిరెడ్డికి పార్టీ నాయకత్వం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాగాల మాట్లాడారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి సహకారంతో గ్రామానికి ఎంతో మేలు చేస్తామన్నారు. సోమిరెడ్డి జన్మదిన జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుల బాహాబాహీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకులు బాహాబాహీకి పాల్పడిన సంఘటన బుధవారం ఉదయగిరి పట్టణంలో చోటుచేసుకొంది. వివరాల మేరకు.. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో భవన మరమ్మత్తుల కోసం శిలాఫలకాన్ని ఆవిష్కరించేందుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వచ్చారు. శిలాఫలకం వద్ద నిలబడే క్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచలబాబుయాదవ్, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి కుటుంబ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసే కోవడంతో పోలీసులు సద్దుమణిచారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్ అండ్ బీ అతిథిగృహంలో సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నారు. ఈ తరుణంలో అదే ఘటనపై మచిరలా ఎస్సీసెల్ మండల నాయకుడు నల్లిపోగు రాజా, టీడీపీ నాయకుడు మట్ల లక్ష్మయ్యల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకొని తోపులాటకు దారి తీసి ఒకానొకదశలో చేయి చేసుకున్నారు. అక్కడే పోలీసులు వివాదాన్ని సద్దుమణిచారు. అనంతరం అతిథిగృహం నుంచి బయటకు వచ్చిన ఎమ్మెల్యే వారితో మాట్లాడి అక్కడి నుంచి పంపివేశారు. కాగా మట్లు లక్ష్మయ్య తనపై దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## దాసరిపల్లిలో ఇఫ్తార్ విందు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని దాసరిపల్లి గ్రామంలో బుధవారం రాత్రి మాజీ సర్పంచ్ సయ్యద్ జమృతా జాఫర్ మొహిద్దీన్ ఆధ్వర్యంలో హిందూ, ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముస్లిం సోదరులు టీడీపీ నాయకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఉపవాసపరులకు ఎమ్మెల్యే తన చేతుల మీదుగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచలబాబుయాదవ్, మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు రియాజ్, టీడీపీ నాయకులు సందానీ, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల ప్రాజెక్టు అభివృద్ధికి కృషి చేయండి

● చైర్మన్ కేశవ చౌదరి



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల ప్రాజెక్టు ఆయకట్టు రైతాంగం పట్ల సానుకూలంగా స్పందించాలని, జలాశయ అభివృద్ధికి, అవసరాల మేరకు నీటి సరఫరా అందించేలా కృషి చేయాలని ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి సీఈ వరప్రసాద్‌కు విన్నవించారు. బుధవారం నెల్లూరు ప్రాజెక్ట్ కార్యాలయానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఈని కేశవ చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు అందజేశారు. సోమశిల ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితులపై చర్చ జరిగింది. ప్రాజెక్టు అభివృద్ధి విషయంలో ప్రభుత్వం తరపున తన వంతు సహకారం ఉంటుందని కేశవ చౌదరి అధికారికి తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు కవచంలాంటిది శక్తి యాప్ : డీఎస్పీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మహిళల రక్షణకు, భద్రతకు ప్రభుత్వం రూపొందించిన శక్తియాప్ కవచం లాంటిదని ఆత్మకూరు డీఎస్పీ కె.వేణుగోపాల్ పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరులోని ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజిలో శక్తియాప్ గురించి అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. స్థానిక సీఐ జి.గంగాధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈసదస్సుకు అతిథిగా డీఎస్పీ వేణుగోపాల్ పాల్గొని ప్రసంగించారు. సమాజంలో మహిళలపట్ల దాడులు, అత్యాచారాలు అధికంగా జరుగుతున్నాయని, అన్నింటిని నిరోధించేందుకు ప్రభుత్వం సరికొత్త శక్తియాప్ రూపొందించి అమలులోకి తెచ్చిందన్నారు. ఏదేని ప్రమాదంలో ఉన్న మహిళలు ఈయాప్‌లో ఎస్‌వోసి నెంబర్ నొక్కితే వెంటనే ఆ సమాచారం, ప్రదేశం తదితర వివరాలు పోలీస్‌స్టేషన్‌కు అందుతాయని, వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని కాపాడే చర్యలు తీసుకుంటారని వేణుగోపాల్ పేర్కొన్నారు. మహిళలను అవమానిస్తున్నా, అత్యాచార యత్నాలు చేస్తున్నా, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్నా వెంటనే ఈ యాప్ ద్వారా రక్షణ పొందగలరని ఆయన వివరించారు. యాప్‌ను వినియోగించుకునే విధానం గురించి ఆయన వివరించారు. ఈయాప్ మహిళల భద్రతకు, రక్షణకు ఎంతో ప్రయోజనకరమైనదని ఆయన వివరించారు. ఈ యాప్‌ద్వారా సమాచారం అందగానే పోలీసులు అప్రమత్తమై హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకుంటారని, సత్వర నిరోధక చర్యలు చేపడతారని, ఆపదలో ఉన్నవారిని రక్షిస్తారని డిఎస్‌పి పేర్కొన్నారు. ఆపదలో ఉన్న మహిళలను కాపాడేందుకు, మహిళలపట్ల ఎలాంటి అఘాయిత్యాలు జరగకుండేలా చూసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని శక్తియాప్‌ను రూపొందించి అమలులోకి తెచ్చిందని డిఎస్‌పి వేణుగోపాల్ వివరించారు. విద్యార్థినిలు, మహిళలు ఈ యాప్‌ను అవసరసమయాల్లో వినియోగించుకోవాలని ఆయన కోరారు. విద్యార్థినీ, విద్యార్థులు శక్తియాప్ గురించి అందరికీ తమవంతుగా అవగాహన కల్పించాలని వేణుగోపాల్ కోరారు. ఆత్మకూరు, రాపూరు సిఐలు సి.గంగాధర్, ఎన్.సత్యనారాయణలు మాట్లాడుతూ.. బాలికలు, విద్యార్థినిలు, మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు అమలులో ఉన్నాయని, అయితే అఘాయిత్యాలు జరుగకుండా నిరోధించేందుకు, కాపాడేందుకు తగు సాంకేతికతతో సరికొత్త శక్తియాప్‌ను ప్రభుత్వం రూపొందించిందని, ఈ యాప్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, తాము ఈ యాప్‌ను సక్రమంగా అమలుచేస్తామని, మహిళలకు రక్షణ కల్పించేందుకు, భద్రత కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ 1కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్‌ఐలు షేక్ జిలాని, ఎస్.సాయిప్రసాద్, సబ్‌డివిజన్ పరిదిలోని అందరు ఎస్‌ఐలు, సిబ్బంది, కాలేజి విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో 'బీఆర్ఐఎంఎస్-2025' అంతర్జాతీయ సదస్సు ముగింపు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం మెరైన్ బయాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'బ్లూ రేవోల్యూషన్ ఇన్నోవాషన్స్ ఇన్ మెరైన్ సిస్టమ్స్ (బీఆర్ఐఎంఎస్-2025)' అంతర్జాతీయ సదస్సు విజవంతంగా ముగిసింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సముద్ర పరిశోధన, మత్స్య పరిశ్రమ అభివృద్ధి, బ్లూ ఎకానమీపై సదస్సుల ప్రాముఖ్యతను వివరించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసులు బీఆర్ఐఎంఎస్-2025 సముద్ర వ్యవస్థల్లో కొత్త ఆవిష్కరణలకు ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు. మాజీ రిజిస్ట్రార్ ఆచార్య పి.రామచంద్రారెడ్డి భవిష్యత్ తరాలకు మెరుగైన వనరులు అందించేందుకు సముద్ర పరిశోధనలు కీలకమని తెలిపారు. దేశీయ, అంతర్జాతీయ నిపుణులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్న ఈ సదస్సులో సముద్ర జీవవైవిధ్యం, మత్స్య పరిశ్రమ, బ్లూ ఎకానమీ అభివృద్ధి, ఆధునిక సాంకేతికతలు వంటి అంశాలపై చర్చించగా, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఇన్‌చార్జ్ డాక్టర్ కె.సునీత, ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, డాక్టర్ సిహెచ్. వెంకట్రాయులు, డాక్టర్ ఎం.హనుమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల పరిరక్షణకు, కోర్కెల సాధనకు పట్టుదలగా కృషి : ఫ్యాప్టో



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయులు హక్కుల పరిరక్షణకు, కోర్కెల సాధనకు, సమస్యల పరిష్కారానికి తమవంతుగా పట్టుదలగా కృషి చేస్తామని ఫ్యాప్టో జిల్లా చైర్మెన్ కె.మధుసూధనరావు (ఏపిపిటిఏ), కోచైర్మెన్ సోమవరపు భాస్కరరెడ్డి(ఏపిహెచ్‌ఎంఏ)లు పేర్కొన్నారు. ఫ్యాప్టో సమావేశం బుధవారం ఆత్మకూరులో నిర్వహించారు. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మెన్‌గా ఏపిపిటిఏకు చెందిన కె.మధుసూధనరావు, ప్రధాన కార్యదర్శిగా ఆర్‌యుటిఏకు చెందిన షేక్ జావీద్, కోచైర్మెన్లుగా ఆత్మకూరుకు చెందిన జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు సోమవరపు భాస్కరరెడ్డి, డిటిఎఫ్‌కు చెందిన మురళీకృష్ణ, బిటిఏకు చెందిన మాస ప్రసాద్, డిప్యుటి సెక్రటరిజనరల్‌గా యుటిఎఫ్‌కు చెందిన వి.వి.శేషులు, ఎస్‌టియుకు చెందిన కె.నరశింహ, ఏపిటిఎఫ్‌కు చెందిన సి.హెచ్.హజరత్, ఏపిటిఎఫ్-38కు చెందిన ఎం.పిచ్చిబాబులు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా మధుసూధనరావు, భాస్కరరెడ్డిలు ప్రసంగిస్తూ ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక సమస్యలు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి తమవంతుగా సమిష్టి పోరాటాలు సాగిస్తామని, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా, కోర్కెల సాధన ఆశయంగా, సమస్యల పరిష్కారం సంకల్పంగా తాము కృషిచేస్తామని పేర్కొన్నారు. నేటి పాలకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేసేలా తమవంతుగా కృషి సాగిస్తామని వారు పేర్కొన్నారు. ఫ్యాప్టో జిల్లా కోచైర్మెన్‌గా ఎన్నికైన ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పేరారెడ్డిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు సోమవరపు భాస్కరరెడ్డిని పలువురు ఫ్యాప్టో నాయకులు, వివిధ ఉపాధ్యాయసంఘాల నాయకులు, హెడ్మాస్టర్లసంఘ నాయకులు, పలువురు ఉపాధ్యాయులు, వివిద ప్రజాసంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిద ఉపాధ్యాయసంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



# నవోదయస్కూల్‌కు ఎంపికైన మహిమలూరు విద్యార్థి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం మహిమలూరులోని మండలపరిషత్ ఆదర్శప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న ఇరగన హితేష్ జవహర్‌నవోదయ విద్యాలయంలో ఆరవతరగతి ప్రవేశానికి ఎంపికయ్యారు. పోలీస్ కానిస్టేబుల్ ఇరగన లక్ష్మయ్య కుమారుడు హితేష్ నవోదయవిద్యాలయ ప్రవేశపరిక్షలో ప్రతిభ చూపి ఆరవతరగతి ప్రవేశానికి ఎంపికయ్యారు. ఆ విద్యార్థి ప్రవేశపరిక్షలో ప్రతిభ చూపి నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి ఎంపికైన సందర్భంగా పాఠశాల విద్యాకమిటీ చైర్మెన్, సభ్యులు, మండల విద్యాశాఖాధికారులు,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సహోపాధ్యాయులు అభినందించారు. విద్యార్థి ఎంపికయ్యేలా మంచి బోధనగావించిన ఉపాధ్యాయులను మండల విద్యాశాఖాధికారులు, గ్రామస్థులు అభినందించారు.

# రైతు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు మండలంలో వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు తప్పకుండా తమ యొక్క రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి ఆధార్ తరహా 11 అంకెల రైతు విశిష్ట సంఖ్య కొరకు ఈనెల ఆఖరిలోగా నమోదు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. వ్యవసాయ పథకాలు అయినటువంటి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, రాయితీపై సూక్ష్మ సేద్య, వ్యవసాయ పరికరాలు, అలాగే సబ్సిడీపై విత్తనాలు, సూక్ష్మ పోషకాలు, ఎరువులు పొందుటకు రైతులు తప్పనిసరిగా విశిష్ట గుర్తింపు సంఖ్య కలిగి ఉండాలని తెలిపారు. మండలంలో వ్యవసాయ భూమి కలిగి ఇతర ప్రాంతాలకు తాత్కాలిక వలస వెళ్లిన రైతులు కూడా ఈ విశిష్ట సంఖ్య రిజిస్ట్రేషన్ చేసుకునేలా గ్రామాలలో వ్యవసాయ సిబ్బందితో కలిసి బుధవారం అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ నాయకులు, పెద్దలు సహకారంతో వివిధ ప్రాంతాలకు జీవనోపాధి కోసం వలస వెళ్లిన రైతులను గుర్తించి వారందరికీ త్వరితగతిన విశిష్ట సంఖ్య రిజిస్ట్రేషన్ పూర్తిచేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియచేశారు.

# రంజాన్ నమాజుకు ఈద్గాలో ఏర్పాట్లు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింలందరూ నమాజు నిర్వహించేందుకు స్తానిక సుల్తాన్‌షాహిద్‌దర్గా వద్ద ఈద్గాలో ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. ఈద్గా మైదానంలో వేలాదిమంది ముస్లింలు రంజాన్ పండుగనాడు నమాజు నిర్వహించుకుంటారు. అందుకుగాను ఈద్గా ఆవరణలో కంపచెట్లను తొలగించి శుభ్రం చేయించేందుకు స్తానిక మున్సిపల్ వైస్‌చైర్మెన్, ముస్లిం ప్రముఖుడు షేక్ సర్దార్ పర్యవేక్షణలో చర్యలు చేపట్టారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనలతో సర్దార్ ఈద్గా మైదానంలో జెసిబితో శుభ్రం చేయించే కార్యక్రమం ప్రారంభించారు. ఆయన పర్యవేక్షణలో ఈద్గా ఆవరణను త్వరలో రానున్న రంజాన్‌పండుగనాడు నమాజుకు అనుకూలంగా, సౌకర్యవంతంగా ఉండేలా తయారు చేయిస్తున్నారు.

# జాతీయరహదారిపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై ఆత్మకూరు మండలం అల్లీపురం క్రాస్‌రోడ్ వద్ద ఒక గుర్తుతెలియని పురుషుడి మృతదేహాన్ని గుర్తించామని స్థానిక ఎస్‌ఐ షేక్ జిలానీ పేర్కొన్నారు. మృతదేహం ఛిద్రమై గుర్తించలేని విధంగా కళేబరంగా పడి ఉందన్నారు. 58నుండి 60సంవత్సరాల వయసుగల పురుషుడి మృతదేహమని, ఎముకలగూడుగా మారిందన్నారు. ఎవరైనా ఆనవాళ్లు గుర్తించితే తమకు 9440796390 నెంబరు ద్వారా సమాచారమివ్వాలని ఎస్‌ఐ జిలాని కోరారు.

# ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం 2025



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** హరివిల్లు ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం 2025 ను ఈనెల 29న స్థానిక టౌన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు ప్రముఖ సినీ నటుడు తనికెళ్ల భరణి,25 కళా సంఘాల గౌరవ అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని స్థానిక మాగుంట లేఔట్‌లోని అమరావతి ఫ్యామిలీ రెస్టారెంట్లో బుధవారం సాయంత్రం హరివిల్లు క్రియేషన్స్ అధినేత దోర్నాల హరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉగాది పురస్కారాల బ్రోచర్‌ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ సందర్భంగా ఉగాది పురస్కారాల సందర్భంగా పలువురు ప్రముఖులకు సన్మానాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. శాస్త్రీయ జానపదాలు ప్రదర్శనలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సాహిత్య అభిమానులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమీర్ జాన్‌తోపాటు శివలంకి జనార్ధన్, రెమో, భాస్కర్, దోర్నాల కామేశ్వరరావు దోర్నాల శ్రీనివాసరావు, వీ.లక్ష్మీకాంత రావు, నందా నెల్లూరు సినిమా అసోసియేషన్ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

